విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 7 జూన్ 2024 8పేజీలు

శాస్త్రోక్తంగా...

చక్రస్నానం

–ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర – కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజు గురువారం ఉదయం 9గంటలకు చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు పల్లకి ఉత్సవం నిర్వహించారు. అనంతరం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలుడు పల్లకి వాహనంపై గ్రామ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చాడు. అంతకు ముందు ఆలయంలో మూలవిరాట్టు వేకువ జామున సుప్రభాతసేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం చూర్ణాభిషేకం చేపట్టారు. అనంతరం ఊరేగింపుగా స్కంధపుష్కరణీ వద్దకు చేరుకున్న చక్రతాళ్వార్, రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఉత్సవర్లతో పాటు చక్రతాళ్వార్కు వేద పండితులు వేదమంత్రాల నడుమ స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. అదే విధంగా 9 గంటలక చక్రతాళ్వార్కు వేద మంత్రోచ్ఛారణం నడుమ స్కందపుష్కరిణీలో చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్కంధపుష్కరిణీ వద్దకు చేరుకుని చక్రస్నానాన్ని సందర్శించి పునితులయ్యారు.పురష్కరిణీ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గజ ఈతగాళ్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉభయ నాంచారులతో వేణుగోపాలుడు తిరుచ్చి వాహనంపై ఆశీనులై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు.

2లో

వసతి గృహాలకు...

జగన్ సర్కారు టోకరా..!

- ఎనిమిది మాసాల బిల్లులు విడుదల చేయని వైనం
- జిల్లాలో బీసీ పిల్లలకు రూ.2.21కోట్లు బకాయి
- 12న తెరచుకోనున్న వసతి గృహాలు

పిల్లల ఆకలి దప్పుల తీర్చే వారిలో తల్లిదండ్రుల తరువాత స్థానం మేనమామదే. అందుకే మేలు కోరే వాడు మేనమామ అంటారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు తనను తాను మేనమామగా ప్రచారం చేసుకున్న అపద్ధర్మ రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి... వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు టోకరా వేశారు. పిల్లలకు అందించే ఆహారానికి ఎనిమిది నెలల బిల్లులు చెల్లించలేదు. ఫలితంగా వార్డెన్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు విడుదల చేసినట్లు కాగితాలపై చూపారే కానీ... నిధులు మాత్రం విడుదల చేయలేదు.

వార్త 2లో

తిరుపతి ప్రజలకే

నా ప్రజాజీవితం అంకితం

– తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర– తిరుపతి : తిరుపతి ప్రజల గెలుపు తన గెలుపని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించిన తిరుపతి వాసులకు ముఖ్యంగా మహిళలకు, యువతకు, టీచర్లకు, ఉద్యోగులకు, కార్మికులకు, వ్యాపార స్థులు పేరుపేరునా కృతజ్ఞతలు ఆయన తెలిపారు. శ్రీవారి భక్తుడుగా ఆయన సన్నిధిలో ఎమ్మెల్యేగా గెలవడానికి పవన్ కళ్యాణ్ గారి ఆశిశ్శులు, చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోదీల దయ కారణమని ఆయన తన నివాసంలో జరిగిన ప్రెస్ మీట్ లో చెప్పారు. తిరుపతి నియోజకవర్గం పట్ల పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక అభిమానం ఉందని ఆయన తెలిపారు. తిరుపతి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పవన్ కళ్యాణ్ ఆలోచనలకు తోడు చంద్రబాబు నాయుడు అనుభవం, నరేంద్ర మోదీ సహకారంతో కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే తిరుపతిలోని ప్రముఖల నుంచి సలహాలు తీసుకుని వారిని తిరుపతి అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తామని ఆయన తెలిపారు. తిరుపతిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని ఆరణి శ్రీనివాసులు పునరుద్ఘాటించారు. గడిచిన ఐదేళ్ళు తిరుపతి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం స్వేచ్ఛావాయులు పీలుస్తున్నారని ఆయన చెప్పారు. గత ఐదేళ్ళలో తిరుపతిలో జరిగిన అక్రమాలపై చట్టం తన పని తాను చేసుకుని పోతుందని ఆయన తెలిపారు.

పోలీసుల నిర్లక్ష్యంతోనే సెక్యూరిటీపై దాడులు

సెక్యూరిటీని చంపడానికి ప్రయత్నం చేసిన రౌడీ మూకలను తక్షణమే అరెస్టు చేయాలి

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర – తిరుపతి: ఓటేరు హైవే రోడ్డు గుజిరి షాప్ లో పనిచేసే సెక్యూరిటీని చంపడానికి ప్రయత్నం చేసిన రౌడీలను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు సిపిఐ నాయకులు ఓటేరు హైవే వద్ద దాడి జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలిం చడం జరిగింది.

2

కుప్పంలోనే కొనసాగుతాం...

– ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర – కుప్పం: జరిగినటువంటి ఎన్నికలకు సంబంధించి వచ్చినటువంటి ఫలితాలను చూస్తుంటే నిజంగా ఒక రకంగా ఆశ్చర్యాన్ని గురి చేస్తోందని, కుప్పం వైసీపీఅభ్యర్థి ఎమ్మెల్సీ భరత్ అన్నారు., ఎన్నడూ లేని విధంగా మా వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు సాయశక్తుల ఈ ఎన్నికలకు పని చేశారని, మూడుసార్లు మేము ఓడిపోయినప్పటికీ మాపైన మా కుటుంబం పైన చూపి స్తున్న ఆధారాభిమానాలకు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులుకు , కుప్పం నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని . గత పదేళ్లుగా మేము కుప్పం ప్రజలకు సేవ లు అందిస్తూ అందుబాటులో ఉంటూ వారి కోసం పని చేస్తు న్నా ము గెలిచినటువంటి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయు డు, కూటమి అభ్యర్థుల కు ప్రజా తీర్పుకు శిరసా వహిస్తూ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజే స్తున్నాను.

2

జగన్ సర్కారు టోకరా..!

విశాలాంధ్ర-తొట్టంబేడు :జగన్ ప్రజల్ని ఎలా మభ్య పెడతారో ఈ వసతి గృహాలే సాక్ష్యం. తిరుపతి జిల్లా పరిధిలో బీసీ వసతి గృహాలకు సుమారు రూ.2.21కోట్లు బకాయిలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలు కలిపితే ఈ బకాయి సుమారు రూ.8కోట్లు వరకు ఉంటుంది. ఇంత సొమ్ము వార్డెన్లు అప్పులు చేసి భరిస్తున్నారు. ఈ నెల 12న వసతి గృహాలు తెరవాల్సి ఉండటంతో ఏం చేయాలో వార్డెన్లుకు దిక్కు తోచడం లేదు.తిరుపతి జిల్లా పరిధిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు 62 ఉన్నాయి. ఈ వసతి గృహాల్లో సుమారు 4,300మంది విద్యార్థులు ఉంటున్నారు. ఇక జిల్లాలో 65 వెనుకబడిన తరగతుల వసతి గృహాలు ఉన్నాయి. ఇందులో 21 పోస్టు మెట్రిక్ కాగా... మిగిలిన 44 ప్రి-మెట్రిక్ వసతి గృహాలు. జిల్లా వ్యాప్తంగా బీసీ వసతి గృహాల్లో సుమారు 5,300మంది విద్యార్థులు ఉంటున్నారు. వసతి గృహాల్లో ఉన్న ప్రి- మెట్రిక్ విద్యార్థులకు నెలకు ఒక్కొక్కరికి రూ.1,400లు, పోస్ట్- మెట్రిక్ విద్యార్థులకు రూ.1,600లు వంతున భోజనపు బిల్లులు చెల్లించాల్సి ఉంది. బిల్లులు సకాలంలో చెల్లిస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి కల్పించే అవకాశం ఉంది. అయితే జగన్ సర్కారు గత ఏడాది సెప్టెంబరు మాసం నుంచి వసతి గృహ విద్యార్థులకు డైట్ ఛార్జీలు చెల్లించలేదు. ఈ కారణంగా వార్డెన్లే ఈ భారం భరించాల్సి వచ్చింది. బాకీ ఎక్కువ అయిపోవడంతో చాలా మంది దుకాణదారులు సరుకులు ఇవ్వడానికి ససేమిరా అన్నారు. దీంతో కొందరు వార్డెన్లు తమ సొంత డబ్బులతో వసతి గృహ విద్యార్థుల ఆకలి తీర్చారు. అయితే ఈ విషయం బయటకు చెబితే జగన్ సర్కారు తమపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని ఇంతకాలం వారు భయపడ్డారు. రాష్ట్రంలో కొత్త సర్కారు కొలువు తీరుతుండటంతో వారు ఇపుడు తమ ఆవేదన బయటకు చెబుతున్నారు. డైట్ బిల్లులు చెల్లించిక పోతే వసతి గృహాలు నిర్వహించలేమని వారు అంటున్నారు. కాస్మోటిక్ ఛార్జీలూ కరువే ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఎనిమిది మాసాలకు సంబంధించి కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించలేదు. ఈ సొమ్ము కూడా రూ.లక్షల్లో బకాయి పడింది. 3 నుంచి 6వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నెలకు రూ.175లు... 7 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు నెలకు రూ.200లు... ఇంటర్మీడియట్, ఆ పై చదివే విద్యార్థులకు నెలకు రూ.250లు వంతున కాస్మోటిక్ ఛార్జీలు నిర్ణయించారు. ఈ సొమ్ముతో విద్యార్థులు సబ్బులు, నూనె, పౌడరు, పేస్టు వంటివి కొనుగోలు చేసుకుంటారు. అయితే జగన్ సర్కారు ఎనిమిది నెలల కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు. ట్యూటర్లకు గౌరవ వేతనం గోవిందా...!వసతి గృహాల్లో ఉంటూ పదవ తరగతి చదివే విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే ఆశయంతో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం కోసం ట్యూటర్లను నియమించారు. ఒక్కో వసతి గృహంలో నలుగురు వంతున ట్యూటర్లను ఏర్పాటు చేశారు. వీరికి నెలకు రూ.1,500వంతున గౌరవ వేతనం నిర్ణయించారు. గత ఏడాది సెప్టెంబరు మాసంలో ఈ ట్యూటర్ల నియామకం జరిగింది. అయితే నాటి నుంచి నేటి వరకు వీరికి పైసా గౌరవ వేతనం కూడా చెల్లించలేదు. తిరుపతి జిల్లాలో ట్యూటర్లకు సుమారు రూ.50లక్షల వరకు బకాయిలు చెల్లించవలసి ఉంది. ఈ సొమ్ము వస్తుందో రాదోనని వారు ఆందోళన చెందుతున్నారు. బీసీ వసతి గృహాలకు రూ.2.21కోట్లు బకాయి తిరుపతి జిల్లాలో బీసీ వసతి గృహాలకు ప్రభుత్వం రూ.2.21కోట్లు బకాయి ఉంది. ఇందులో ప్రి-మెట్రిక్ విద్యార్థులకు రూ.92.43లక్షలు... పోస్ట్- మెట్రిక్ విద్యార్థులకు రూ.1.28కోట్లు బకాయి ఉంది. ప్రి-మెట్రిక్ కు సంబంధించి తిరుపతి గ్రామీణంలో రూ.5.81లక్షలు, తిరుపతి అర్బన్ లో రూ.11.56లక్షలు, శ్రీకాళహస్తి డివిజనులో రూ.52.43లక్షలు, నాయుడుపేట పరిధిలో రూ.12.72లక్షలు, గూడూరు పరిధిలో రూ.9.89లక్షలు బకాయి ఉంది. ఇక పోస్ట్- మెట్రిక్ విషయానికి వస్తే... తిరుపతి గ్రామీణంలో రూ.35.58లక్షలు, తిరుపతి అర్బన్ లో రూ.62.24లక్షలు, శ్రీకాళహస్తి డివిజనులో రూ.24.65లక్షలు, నాయుడేపేట పరిధిలో రూ.2.46 లక్షలు, గూడూరు పరిధిలో రూ.3.70లక్షలు బకాయి ఉంది. ఈ నిధులు విడుదల చేసినట్లు జగన్ సర్కారు కాగితాలపై ఉత్తర్వులు ఇచ్చింది. ఇందులో భాగంగా సీఎఫ్ఎంఎస్ టోకెన్లు కూడా ఇచ్చారు. నిధుల కోసం ట్రెజరీకి వెళితే బయోమెట్రిక్ అథంటికేషన్ లాగిన్ కావడం లేదు. జగన్ సర్కారు నిధులు విడుదల చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి వసతి గృహ విద్యార్థులకు నిధులు విడుదల చేయాల్సి ఉంది.

చక్రస్నానం

(మొదటి పేజీ తరువాయి) సాయంత్రం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు ధ్వజావరోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కంకణబట్టర్ నారాయణం దాశరథికి టీటీడీవారు ఆనవాయితీ ప్రకారం అందించిన పట్టు వస్త్రాలను టీటీడీ అధికారులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోముశేఖర్, ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబ్ బాబు సురేష్,వేదంపండితులు గోపాలాచారి, తరుణకుమార్ స్వామి , రమేష్ స్వామి పలువురు టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ ఏడాది ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణలు, పుష్పలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

కత్తెర పల్లెలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు



విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని కత్తెర పల్లె గ్రామంలో డాక్టర్ థామస్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ధనగిరి రెడ్డి తెలుగు తమ్ముళ్లు ఆధ్వర్యంలో బానసంచాలు పేల్చి. సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ థామస్ విజయం ప్రజల విజయమని పేర్కొన్నారు. జీడి నెల్లూరులో తెలుగుదేశం జెండా ఎగురవేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిందాబాద్, ఎమ్మెల్యే డాక్టర్ నినాదాలు పెద్ద ఎత్తున చేశారు. ఈ కార్యక్రమంలో పి పవన్ రెడ్డి, పి దినేష్ రెడ్డి, ఎన్ శ్రావణ్ రెడ్డి, ఎస్ ప్రవీణ్ కుమార్, పి మహేష్ రెడ్డి, ఉమాపతి, నాగరాజు, మహేంద్ర, దేవేంద్ర, సూరి, మోహన్ యువత టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సెక్యూరిటీపై దాడులు

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ అల్లా భాష అతను నాలుగు సంవత్సరాలుగా రేకుల షెడ్డును బాడుకకు తీసుకొని గుజిరీ వ్యాపారం చేసుకుంటూ భరత్ అనే అబ్బాయిని ఆ షాపులో సెక్యూరిటీ గా పెట్టుకుని జీవనం సాగిస్తున్నారని, ఆస్తి కోసం గుజిరి వ్యాపారస్తుడికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నెల క్రితం తేజస్ నాయుడు అనే అతను రౌడీలను తీసుకొని వచ్చి అర్ధరాత్రిలో గుజిరి షాపుపై పెట్రోల్ పోసి అగ్గి పెట్టారని, అక్కడ ఉన్న బండ్లు కూడా కాలిపోయాయని అన్నారు. నెల క్రితం ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు కావడంతో ఇంతవరకు అతనిని అరెస్టు చేయలేదని వాపోయారు. ఎన్నికల రిజల్ట్ రోజు అర్ధరాత్రిలో 15 మంది కత్తులు ఇనుప రాడ్లు తీసుకొని వచ్చి అక్కడ ఉన్న సెక్యూరిటీ గార్డు, అక్కడ పనిచేసే ఒక పెద్ద అయిన పై దాడి చేసి ఇన్నోవా కారులో ఎత్తుకొని వెళ్లి భరత్ ను తీవ్రంగా గాయపరిచి గాజుల మండలం ఏరియాలో వదిలి వెళ్లి గుజిరి షాపును ధ్వంసం చేశారని వాపోయారు. దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం మారినా దాడులు మాత్రం ఆగలేదని వాపోయారు. పోలీసులు అండదండలతోనే ఇలాంటి దాడులకు రౌడీ మూకలు తెగబడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కె.రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు పద్మనాభరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలోనే కొనసాగుతాం...

(మొదటి పేజీ తరువాయి) గడిచినటువంటి ఐదు సంవత్సరాలలో మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గానీ మా నేతలు గాని కుప్పం ప్రజల అభివృద్ధి కోసమే పాటుపడ్డాము. కొంతమ ంది నన్ను రాజీనామా చేసి వెళ్లిపోవాలని అంటున్నారు, దానికి ఇంతకు ముందే సమాధానం ఇచ్చాను ఇప్పుడు కూడా చెప్తున్నాను. మా కుటుంబం కుప్పం ప్రజల మీద పెట్టుకున్న నమ్మకం మేము ఇక్కడే ఉండిపోయాం, మేము ఎప్పటికీ కుప్పం లోనే కొనసాగుతాం, ఏ రోజైనా కుప్పం ప్రజల కోసం కుప్పం అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటామని ఎవరికి ఏం కష్టం వచ్చినా ముందుంటామని అన్నారు. ఏది ఏమైనప్పటికీ కుప్పం అభివృద్ధి ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం ముందుకు పోవాలని, కుప్పం అభివృద్ధికి మేము సహకరిస్తామని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న తెదేపా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు ఇతర నేతలు అభివృద్ధికి కట్టుబడి ఉంటారని ఆసిస్తున్నాను. ఒక్క విషయం తెదేపాశ్రేణులకు చెప్పదలుచుకుం టున్నానని, కుప్పం నియోజకవర్గంలో చిన్నపాటి విషయాలకు గొడవలు సృష్టించడం, అలాంటి సంఘటనలకు పాల్పడకుండా కుప్పం నియోజకవర్గఅభివృద్ధికికృషిచేయాలనికోరుకుంటున్నానుఅనికుప్పంనియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ భరత్ అన్నారు.

తిరుమల పవిత్రతను కాపాడుతాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుమల : పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల - తిరుపతి పవిత్రతను కాపాడుతామని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలలో ఎన్డీఏ కూటమిలో జనసేన అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి విజయడంకా మోగించిన ఆరణి గురువారం ఉదయం తొలిసారి శ్రీవారి ఆశీస్సులు అందుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో అర్చకులు వేద ఆశీర్వాదం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఆయన మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధి పై పవన్ కళ్యాణ్,చంద్రబాబుకి సంపూర్ణ అవగాహన ఉన్న నేపథ్యంలో వారి సహకారంతో తిరుపతి పుణ్యక్షేత్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఆలయం వెలుపల ఎమ్మెల్యే ఆరణి కి జనసేన, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

నందిమంగళ దళితవాడలో అతిసార,వైద్య శిభిరం ఏర్పాటుచేయాలి

- సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఆర్ వెంకటేష్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నందిమంగళ దళితవాడలో త్రాగునీరు కలుషితం అవడంతో వాంతులు విరోచనాలతో ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని,ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఆర్ వెంకటేష్ మున్సిపల్ మేనేజర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు వాంతులు, విరోచనాలు అవుతున్నదని, మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నారని తెలిపారు. అందువల్ల ఉన్నతాధికారులు స్పందించి ఆ గ్రామంలో వైద్యాధికారులను పంపించాలని కోరారు. మెరుగైన వైద్యం అందిస్తూ గ్రామంలో డ్రైనేజ్ కాలువలను శుభ్రపరచాలని,,త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు విజయ్, సుబ్రహ్మణ్య పిళ్లా, శివ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, మరో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు తదితరులు ఉన్నారు. వీరికి ఆలయంలో ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందించారు.

అంకాలమ్మ ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం పీవీరోడ్డులో వెలసిన అంకాలమ్మ ఆలయంలో అమావాస్యను పురస్కరించుకుని గురువారం భక్తులకు అన్నదానం చేశారు. మరాఠీ పాలెం వాస్తవ్యులుయశ్వంత్‌రావు , బాలాజీరావు, జయగణేష్,రాజేశ్వర్ రావు ఆధ్వర్యం లో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానానికి డాక్టర్ కృపనిధి, శివకుమార్ రెడ్డి, క్రాంతికుమార్, ఉపేందర్ రెడ్డి, రాఘవేంద్ర, గణేష్ బాబు, సత్యనారాయణ రావు, వినీత్ రెడ్డి, నాగేష్, బాబ్జీరావు, వినోద్ రావు, అనూష, షర్మిళ, కల్పన, కృష్ణ ప్రియ, శ్రీరామ్, అరుణ్, భరత్, అమర్నాథ్, సాయి ప్రదీప్, అవినాష్ రెడ్డి, బాలాజీ, ఓంకార్, నాగేంద్ర వరప్రసాద్, లీలామోహన, దిలీప్, మయూర్ ప్రసన్న, రాజేశ్వర రావు, దినకర్ రెడ్డి, కార్తికేయన్, చేతలిశర్మ,జయంత్‌సింగ్, వీరాస్వామి, ఆనంద, దీపాన్ష్‌యాదవ్, హరిహరకుమార్, శివప్రసాద్ ,వినోద్ కుమార్, సతీష్ సహాయ సహకారాలు అందించారు. వీరందరికీ మరాఠీపాళెం వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణే పరమావధిగా జిల్లా పోలీసుల కార్యాచరణ

విశాలాంధ్ర -తిరుపతి : ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కూడా పట్టు విడవకుండా పటిష్టమైన భద్రతా చర్యలు కొనసాగింపు.చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్.,గురువారం నాడు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., చంద్రగిరి సబ్ డివిజన్, చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలైన కొటాల, కూచువారిపల్లి, రంగంపేట, శేషాపురం, కందుల వారి పల్లి, చిన్న రామాపురం, భీమవరం గ్రామాలను సందర్శించారు. ఈ గ్రామాల్లో వున్న పోలీస్ పికెట్లను తనిఖీ చేస్తూ విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది తో జిల్లా ఎస్పీ ముచ్చటిస్తూ ఏమైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందజేయాలని సూచనలిస్తూ, అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కులశేఖర్ శాంతిభద్రతలు, ఏఆర్ డిఎస్పి రవీంద్ర రెడ్డి, చంద్రగిరి సీఐ రామయ్య, ఎస్సై అనిత, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

గొర్రెలు మేకల పెంపకం దారుల జిల్లా డైరెక్టర్ మృతి

- జిల్లా యూనియన్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : గొర్రెలు మేకలు పెంపకం దారుల జిల్లా డైరెక్టర్ రమణయ్య యాదవ్ మృతి తీరనిలోటుని జిల్లా డైరెక్టర్ అంబాకం చిన్ని రాజ్ అన్నారు. మండలంలోని గాజుల పెళ్లూరు గ్రామంలో గురువారం మాజీ సర్పంచ్ ఏం. రమణయ్య యాదవ్ గొర్రెలు మేకలు పెంపకం దారుల జిల్లా డైరెక్టర్, ప్రాథమిక సొసైటీ అధ్యక్షుడు, అనారోగరీత్యా మృతి చెందాడు. గురుల మేకల పెంపకం దారుల జిల్లా యూనియన్ నాయకులు డైరెక్టర్లు ఆయనకు ఆర్థిక సహాయం అందించారు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర పెడరేషన్ చైర్మన్ జి ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రజిని జిల్లా డైరెక్టర్లు ఎం వెంకటయ్య వెటర్నరీ డాక్టర్ హరీష్ కుమార్ తదితరులు కలిసి రమణయ్య కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది ఆయనకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేయడం జరిగింది.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం

- ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులోని తన స్వగృహంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలవడంతో తనకు చాలా బాధ్యత పెరిగిందన్నారు. ఎన్నికలకు మునుపు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తనకు గుర్తున్నాయన్నారు. ఇప్పటికే ముక్కంటి ఆలయంలో ప్రక్షాళన మొదలు పెట్టామన్నారు. ఆలయ అధికారులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశామని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. వచ్చే రోజుల్లో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిలా పాలన చేస్తామన్నారు. ఇక శ్రీకాళహస్తిలో రౌడీయిజం చేసే వారు మానుకోవాలన్నారు. రౌడీయిజం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హెచ్చరించారు. ఆడకూతుళ్లకు ఎవరైనా ఇబ్బంది పెడితే సహించమన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వీఎంపల్లెలో కొందరు రౌడీయిజం చేస్తున్నారని... అలాంటి వారు ఇకనైనా తమ తీరు మార్చుకోక పోతే తగిన శాస్తి జరుగుతుందన్నారు. ప్రజలను ఎవరు ఇబ్బంది పెట్టినా సహించనని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం తరువాత అన్ని శాఖల అధికారులతో సమీక్షిస్తామన్నారు. 13న పురపాలక, 14న వ్యవసాయశాఖ, 15న నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష ఉంటుందన్నారు. ఇలా ప్రతిశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పాలన గాడిలో పెడతామని ఆయన తెలిపారు. శ్రీకాళహస్తిలో కొత్త రకమైన పాలన అందిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల కంటే ఎక్కువ చేసి చూపిస్తామన్నారు. తనకు ఓటు వేసి గెలిపించిన ఓటర్లందరికీ పాదాభివందనం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇక నారా లోకేష్ తో మాట్లాడి శ్రీకాళహస్తిలో టిడ్కో ఇళ్ల సమస్యను పరిష్కరిస్తా మని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆరు మాసాల్లోగా పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తాం

- మండల జనసేనాని బళ్లాపురం

విశాలాంధ్ర - చౌడేపల్లి : రానున్న కాలంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వార్దులుగా పని చేస్తామని మండల జనసేన పార్టీ అధ్యక్షులు మల్లాపురం పురుషోత్తం అన్నారు సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమికి ప్రజలు పట్టం కట్టిన విషయం విధితమేనని ఆయన అన్నారు అదేవిధంగా కూటమి జనసేన అసెంబ్లీ పార్లమెంటు అభ్యర్థులందరూ వందకు వంద శాతం గెలిచి పవర్ స్టార్ సత్తా చూపారన్నారు రాష్ట్రంలో తమకు అధికారం ఇవ్వలేదని బాధ్యత ఇచ్చారని ఆయన అన్నారు ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే దిశగా జన సైన్యం బాధ్యతలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు ఎన్నికల్లో ఎన్ డి ఏ కూటమికి చరిత్రలో లేనివిధంగా విజయాన్ని అందించిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో జన సైనికులు పాల్గొన్నారు.

తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్.అధ్యక్షులు సుబ్బయ్యకు

గిరిజన నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్.అధ్యక్షులు సుబ్బయ్యకు గిరిజన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బి.జే. పి ఉమ్మడిపార్టీ 164 సీట్లలతో అధికారం చేపట్టిన శుభసంధర్బముగా, బొజ్జల.వెంకటసుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా గెలిచి విజయపతాకం ఎగురవేసిన శభసంధర్బముగా తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్.అధ్యక్షులు యం.సుబ్బయ్య కు గిరిజన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తపల్లిలో ఘనంగా డాక్టర్ సురేంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చౌడేపల్లి :మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ కొత్తపల్లిలో డాక్టర్ సురేంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు నరేన్ ఫౌండేషన్ను స్థాపించి నిరంతరం సామాజిక సేవలు అందిస్తూ పరిచయం ఉన్న లేకున్నా వ్యక్తులకు ఆపన్న హస్తం అందిస్తూ ప్రజలకు డాక్టర్ సురేంద్రబాబు ప్రజలకు సుపరిచితుడు అంతేకాకుండా అనేక చిన్నారుల జీవితాల్లో వెలుగు ఇచ్చి భావితరానికి బాసటగా నిలిచిన డాక్టర్ సురేంద్రబాబు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని స్థానికులు కోరారు ఏటా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఖరీదైన పరీక్షలు మందులను ఉచితంగా అందిస్తున్న డాక్టర్ సురేంద్రబాబు నవీన వైద్య రంగానికి ఆదర్శప్రాయుడని పలువురు కొనియాడారు అనంతరం గ్రామం నడిబొడ్డులో ఆయన చిత్రపటాన్ని ఉంచి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు కొత్తపల్లి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

తాటిపర్తి ఈశ్వర్ రెడ్డితో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి భేటీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తాటిపర్తి ఈశ్వర్ రెడ్డితో ఎంపేడులోని ఆయన స్వగహంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి భేటీ అయ్యారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తన విజయానికి కృషి చేసినందుకు ఈశ్వర్ రెడ్డికి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇక తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈయన వెంట కాపుగున్నేరి సింగిల్‌విండోమాజీ అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి తదితరులు ఉన్నారు.

తెలుగు సాహిత్యంలో కలువ రాలిపోయింది

- కలువగుంట రామమూర్తి అస్తమయం

విశాలాంధ్ర - తిరుపతి : ప్రముఖ కవి, రచయిత,బావుక బ్రహ్మా కలువగుంట రామమూర్తి గురువారం ఉదయం ఆకస్మిక మరణం చెందారు.వీరు తితిదే లో ఉద్యోగం చేస్తూ పదవీవిరమణ పొందారు.ఎన్నో రచనలు రాసిన వీరు అకాలమరణంపై తిరుపతి జిల్లా సాహిత్యకారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతిలో ఏ సాహితీ కార్యక్రమం చేసిన అందులో మొదటి వరుసలో కుర్చోని అందరినీ ఆప్యాయంగా పలకరించే గొంతు మూగబోయిందని నగరంలోని పలువురు ప్రముఖులు, సాహిత్యకారులు ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా రచయితల సంఘం, అభ్యుదయ రచయితల సంఘం, తెలుగు భాషోద్యమ సమితి నాయకులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

గోదాముకు చేరిన ఈవీఎంలు

విశాలాంధ్ర -చిత్తూరు : రాజకీయ పార్టీల ప్రతినిధులు సంక్షమ లో ఎలక్షన్స్ గోదాము లో ఈవియంలు భద్రపరచడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు .గురువారం సాయంత్రం రాజకీయ పార్టీల ప్రతినిధుల తో కలసి జిల్లా కలెక్టరేట్ లోని ఎలక్షన్స్ గోదాము లో సార్వత్రిక ఎన్నికల 2024 లో ఉపయోగించిన ఈ వి యం లు ను అధికారులు భద్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 20 24 లో భాగంగా చిత్తూరు జిల్లాలో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మే 13 న పోలింగ్ కు జూన్ 4 న ఓట్లు లెక్కింపు కు సంబంధించి ఉపయోగించుకున్న ఈ వి యం లు స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని ఎలక్షన్ గోదాముల నందు చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం , 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంది వేరు వేరు గోదాముల్లో రాజకీయ పార్టీల సమక్షంలో భద్రపరిచి గోదాముల కు సీల్ వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి సి కార్పొరేషన్ ఈ డి ఈ వి యం ల మేనేజ్మెంట్ నోడల్ అధికారిణి శ్రీదేవి,తెలుగుదేశం పార్టీ నుంచి సురేంద్ర కుమార్,వైఎస్సార్ సీపీ నుంచి ఉదయ్, బి ఎస్ పి నుంచి ఉదయ కుమార్, డి టి లు సరిత,శోభ,గిరిజ,బిందు తదితరులు పాల్గొన్నారు.

థామస్ గెలుపుతో గుండు గీయించుకున్న టిడిపి అభిమాని శివరాజ్

విశాలాంధ్ర - కార్వేటినగరం : డాక్టర్ థామస్ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఏడాదిగా గడ్డం పెంచిన శివరాజు, ఎమ్మెల్యేగా గెలవడం గురువారం గుండు గీయించుకున్నారు. మండలంలోని డిఎం పురం పంచాయతీ పరిధిలోని డిఎం పూరం దళిత వాడకు చెందిన తోటి ధనరాజ్కుమారుడు తోటి శివరాజ్ గుండు గీయించుకుని దేవునికి మొక్కులు తెచ్చుకున్నారు. డాక్టర్ థామస్ మీద ఉన్న అభిమానాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గోవిందరాజు, వి ఎలుమలై, నాగరత్నం,మధు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

- ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : 2024 సార్వత్రిక ఎన్నికల ఎన్నికల ఫలితాలలో అధిక ఓట్లతో గెలుపొందిన గూడూరు నియోజకవర్గ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ని గురువారం గూడూరు పట్టణం అశోక్ నగర్ లోని ఆయన స్వగృహంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో అశోక్ నగర్ ప్రాంతం జాతరను తలపించింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆయన మాట్లాడుతూ ఇంత ఆదరించి అధిక ఓట్లతో గెలిపించిన నియోజకవర్గ ప్రజానీకానికి ఋణ పడి ఉంటానని అన్నారు.మీలో ఒకడిని, మీ కష్టాలు తెలిసిన వాడిగా, లోకల్ గా నన్ను ఇంత ఆదరించిన మీ అందరి అభిమానానికి కృతజ్ఞుతుడినని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నాయకులు, కార్యకర్తల మేలు మరువలేనిదన్నారు. అందరం కలసి పనిచేద్దాం, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

టీటీడీ ఈవో ధర్మారెడ్డి పాస్ పోర్ట్ సీజ్ చెయ్యండి

టీటీడీ లో చాలా లెక్కలు తేలాల్సి ఉంది - పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు ఇవ్వండి..

తిరుమల టోల్ గేట్ వద్ద నిఘా పెట్టండి - జనసేన నేత కిరణ్ రాయల్

విశాలాంధ్ర - తిరుపతి : టి.టి.డి. ఈఓ ధర్మారెడ్డి పాస్పోర్టును వెంటనే సీజ్ చేయాలని, తిరుమల తిరుపతి దేవస్థానముల ఈఓ గా గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి అర్హత లేకపోయినా, ఐ.ఏ.ఎస్. కాకపోయినా, గత అధికార పార్టీ అండదండలతో తి.తి.దే. తిరుమలలో ఈఓ గా వుండి అనేక అవినీతి కార్యక్రమాలకు ఈవో ధర్మారెడ్డి పాల్పడ్డారని, తిరుమలలో స్వామివారి నగలు, ఆభరణాలు, శ్రీవాణి ట్రస్టుకు సంబంధించిన ఎన్నో అవినీతి కుంభకోణాలు చేసి, టీటీడీ నిధులలో ఎన్నో గోల్మాల్ చేసి, భక్తులు శ్రీవారికి సమర్పించిన హుండీ కానుకలపై సరైన లెక్కలు చూపకుండా.. ఈరోజు ప్రభుత్వం మారగానే సెలవు పెట్టి దేశం వదిలి వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తున్నాడని.. తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ "కిరణ్ రాయల్" గురువారం స్థానిక పద్మావతి పురంలోని సిఐడి ఆఫీసు నందు ఫిర్యాదు చేశారు.ధర్మారెడ్డి అవినీతి లెక్కలు చాలా తేలాల్సి ఉందని, ఆయన విదేశాలకు పారిపోకుండా చర్యలు తీసుకోవాలని, టీటీడీ ఈవో ధర్మారెడ్డి పాస్ పోర్ట్ సీజ్ చేసి, లుక్ అవుట్ నోటీసులు ఇవ్వాలని, తిరుమల టోల్ గేట్ వద్ద నిఘా పెట్టాలని.. జనసేన నేతలు రాజారెడ్డి, సుభాషిని, సుమన్ బాబు మునస్వామి, కిషోర్, ఆది, సాయి, పురుషోత్తం, రాజేంద్ర, సిద్దు తదితరులతో కలిసి మీడియా ముఖంగా కిరణ్ డిమాండ్ చేశారు.

9న జీ తెలుగులో డ్రామా జూనియర్స్ సీజన్ 7

విశాలాంధ్ర - తిరుపతి: అత్యంత ప్రేక్షకాదరణ పొందిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ ప్రారంభం కానుందని సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవంతంగా 6 సీజన్లు పూర్తిచేసుకున్న జి తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ ఈ నెల 9న, సాఎం 6:00 గంటలకు! ప్రతి ఆదివారం రాత్రి 9:00 గంటలకు సారమవుతుందన్నారు. భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మేఘసందేశం ఈ నెల 10 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు!! ప్రసారం కానున్నదన్నారు. కొన్నేళ్లుగా అందరి హృదయాలను గెలుచుకున్న పాపులర్ కిడ్స్ రియాలిటీ షో ఏడో సీజన్ కోసం తెలుగు బుల్లితెరపైకి రీఎంట్రీ ఇస్తోందన్నారు. డ్రామా జూనియర్స్ సీజన్ 7కు కూడా సీనియర్ నటి జయప్రద జడ్జిగా కొనసాగనున్నారన్నారు. టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు బలగం వేణు, అందాల నటి పూర్ణ కూడా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించనున్నారన్నారు. చిన్న పిల్లలను కళాకారులుగా ఎదగడానికి, ప్రేక్షకులను అలరిం చడానికి జీ తెలుగు అద్భుత అవకాశాన్ని అందిస్తోందన్నారు .ఇక ఈ సీజన్ కి ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీరామ్ వెంకట్ వ్యాఖ్యాతగా, పడమటి సంధ్యారాగం సీరియల్ అధ్య, రామలక్ష్మి మెంటర్స్ వ్యవహరిస్తున్నారు.

జానపద కళల చైర్మన్ పదవికి రాజీనామా!

విశాలాంధ్ర - పుంగనూరు: వైయస్సార్ పార్టీ అధికారంతో గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర జానపద కళల చైర్మన్ గా పనిచేసిన కొండవీటి నాగభూషణం అను నేను వైయ స్సార్ పార్టీ ఘోరంగా ఓటమి పాలు కావడంతో చింతిస్తూ నా పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నానన్నారు ఇంతవరకు సహకరించిన అధికారులకు మా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన వినుత కోటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెనాలి శాసనసభ్యులు, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను తెనాలిలోని ఆయన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా బారీ మెజారిటీ తో గెలిచినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కుమారరాజా రాజీనామా

విశాలాంధ్ర -చిత్తూరు : ఏపీ పాల ఏకిరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కుమార రాజా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రజా తీర్పును శిరసావహిస్తూ తాను తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు మెయిల్ ద్వారా పంపడం జరిగిందని తెలిపారు.

ఉపకారం వేతనానికి విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని కల్లి వెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి చదువుతున్న దీపిక ఉపకార వేతనానికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు లోకేష్ కుమార్ గురువారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్లో జరిగిన జాతీయ ఉపకార వేతనం పరీక్షల్లో మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాల నుండి 8వ.తరగతి చదువుతున్న దీపిక ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థికి ఏడాదికి 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఉపకార వేతనం అందుతుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం దీపికను అభినందించారు.

అక్రమాలకు పాల్పడిన అధికారులపై విచారణ జరిపించాలి: టిడిపి

విశాలాంధ్ర -చిత్తూరు : అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులపై సమగ్ర విచారణ జరిపించాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. గురువారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు సురేంద్ర కుమార్ కోదండ యాదవ్ సప్తగిరి ప్రసాద్ మోహన్ రాజ్ తదితరులు మాట్లాడుతూ వివాదాస్పదమైనటువంటి అధికారులుగా అనేకమైన అక్రమాలకు, పాల్పడినటువంటి వివాద స్పదమై నటువంటి అధికారులు, డిప్యూటేషన్ పైన ఉన్నటువంటి అధికారులు కేంద్ర సర్వీస్ నుండి వచ్చి అక్రమాలకు పాల్పడినటువంటి అధికారుల్ని నూతన ప్రభుత్వం రాకముందే, ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగానే వాళ్ళని రిలీవ్ చేసి పంపించడం సిఎస్ జవహర్ రెడ్డికి తగదన్నారు. వాళు అధికారం బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు చేసినటువంటి అక్రమాలు ,ఆర్థిక అవకతవకలు ,అదేవిధంగా టేక్ ఓవర్ అండ్ హ్యాండ్ ఓవర్ ఆఫ్ చార్జెస్ చెయ్యకుండా...వాళ్ళని నిబంధన విరుద్ధంగా రిలీవ్ చేయడం జవహర్ రెడ్డి కి కాదన్నారు. కొందరు అధికారులు ఆర్థిక అవకతవకలు పాల్పడి, కొత్త ప్రభుత్వం రాకముందే ఇతర దేశాలకు వెళ్లిపోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వీరి యొక్క వీసా పాస్ పోర్ట్ ని కూడా స్వాధీనం చేసుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందన్నారు. కొందరు నామినేటెడ్ పదవుల్లో ఉన్నటువంటి వారు. సలహాదారులు, కూడా రాత్రికి రాత్రి దేశ వదిలి వెళ్లిపోవడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటువంటి అధికారుల పట్ల అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని చెప్పారు. ప్రజాధనాన్ని దోచుకున్న వీళ్ళు పారిపోవడానికి కుట్ర పనుతున్నారని, వీరికి సిఎస్ జవహర్ రెడ్డి వాంతుపాడటం దురదృష్టకరమన్నారు. ముఖ్యంగా టీటీడీ ఈవో ధర్మారెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డి, ఇతర అధికారులు కొందరు పదవి విరమణ చేసిన అధికారులు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు ఆరోపించారు. వీరిని రిలీవ్ కాకుండా అప్రమత్తంగా ఉండి,వీరిని నిబంధన మేరకు రిలీవ్ చేయాలని నేతలు డిమాండ్ చేశారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

14 సంవత్సరాలలోపు పిల్లలు చదువుకోవాలి కానీ పనిచేయకూడదు

- మండల అధికారులు సీఐ శంకర్, ఎంఈఓ ఆంజనేయులు శెట్టి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: బాల కార్మికుల చట్టం 1986 ప్రకారం 14 సంవత్సరములు లోపు పిల్లలు దుకాణాలలో పనిచేయకూడదని, బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి అని మండల విద్యాధికారి ఆంజనేయులు శెట్టి, సీఐ మారుతి శంకర్ అన్నారు. గంగాధర్ నెల్లూరు మండల కేంద్రంలో బాల కార్మికులు ఎక్కడా పని చేయకూడదని, ప్రతి ఒక్కరూ చిన్న వయసు నుండే చదువుకోవాలని 14 సంవత్సరాల లోపు పిల్లలను వాణిజ్య సముదాయాలలో, దుకాణాలలో పనికి చేర్పించుకోకూడదని , ఎవరైనా 14 సంవత్సరం పిల్లలు దుకాణంలో పనికి పెట్టుకున్నట్లయితే ఆ యజమానులకు కఠిన శిక్ష విధించబడునని తెలిపారు. అనంతరం జీడీ నెల్లూరు పోలీస్ స్టేషన్ నుండి గంగాధర్ నెల్లూరు మండల కేంద్రంలోని దుకాణాల వద్దకు ర్యాలీగా వెళ్లి దుకాణ యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మారుతి శంకర్ ఎంఈఓ ఆంజనేయులు శెట్టి, డిసిపియు సిబ్బంది మురళి, ఉమాదేవి ,సవిత, పూర్ణచంద్ర, పోలీసు సిబ్బంది గోపాల్ బాబు, గురుస్వామి రెడ్డి పాల్గొన్నారు.

నీట్ 2024 ఫలితాలలో తిరుపతి రామ్ అకాడెమి విజయభేరి

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ స్థాయి నీట్-2024 పరీక్షా ఫలితాలలో రామ్ అకాడెమి విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని,అకాడెమి తిరుపతి బ్రాంచ్ హెడ్ మధుసూదన్ తెలిపారు. 720 మార్కులకు గాను ఎన్ భరత్ తేజ 700, సిహెచ్ మౌనిష 674, యు ప్రిన్సి 666,మాంగ్ పి 580,భరత్ వంశీ 564,స్నిగ్ధ రెడ్డి 560, మార్కులు సాధించి తమ సత్తా చాటారు.మరి కొందరు విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాటు అత్యధిక సీట్లు సాధించగల ర్యాంకులు పొందారు.ఈ సందర్భంగా అకాడెమి చైర్మన్ వై వి ఆర్, డైరెక్టర్ పులి మధుసూదన, నూకల శ్రీ హరి విద్యార్థులను అభినందించారు. అనంతరం బ్రాంచ్ హెడ్ మధుసూదన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ స్థాయి నీట్ ఫలితాలలో రామ్ అకాడెమి విద్యార్థులు ఈ సంవత్సరం 100కు పైగా మెడికల్ సీట్లు సాధించగల ర్యాంకులు పొందారని,భవిష్యత్తులో రామ్ అకాడెమి మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించగలదని తెలిపారు.

మూడు పండుగలు

ఒకేసారి వచ్చేంత ఆనందం కలిగింది

- టిడిపి బీసీ నాయకుల హర్షం

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలన రావడంతో సంక్రాంతి , ఉగాది , దీపావళి ఈ మూడు పండుగలు ఒకేసారి వచ్చినట్లు సంతోషం కలిగిందని... తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు జగన్నాథం , సింధుజ , మధుసూదన్ యాదవ్ , తులసీదాస్ , చేజర్ల మనోహర్ ఆచారి , జ్యోతి , అశోక్ ,రామారావు , సుబ్బు , రమేష్ , రవి లు హర్షం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ... కూటమిపాలన రావడానికి చెమటోర్చి కృషిచేసిన బీసీ నేతలకు సముచిత స్థానం ఇస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల ప్రచారం ప్రారంభం నుంచే , తామంతా ఉమ్మడి కూటమి గెలుపు కోసం కృషి చేశామన్నారు. మా కూటమి నేతలు మోడీ , చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అవినీతి చెయ్యము..అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం

- తెలుగు యువత వెల్లడి

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించి కూటమి ప్రభుత్వం రావడం శుభ సూచకమని.... బిజెపి , టిడిపి , జనసేనల ఈ ఉమ్మడి పాలన... అవినీతి లేని , అభివృద్ధి చేసే విధంగా పాలన సాగుతుందని... తెలుగు యువత నేత రవి నాయుడు వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో గురువారం మీడియా ముందు టి ఎన్ ఎస్ ఎఫ్ మరియు తెలుగు యువత నాయకులతో కలిసి రవి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం లో మొదటి సంతకం డీఎస్సీ పై చేస్తారన్నారు. తిరుపతిలో పరిశ్రమలు వస్తాయన్నారు. యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇక వైసిపి గతంలో చేసిన అరాచకాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ప్రతిపక్ష స్థానం కూడా కోల్పోయిన వైకాపా ఇక కక్షలు మాని మసలు కోవాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ఏపీ మొత్తం ప్రశాంతంగా అభివృద్ధే ధ్యేయంగాఉమ్మడికూటమిప్రభుత్వం ముందుకెళుతుందని కొనియాడారు.

కూటమి గెలుపు పై హర్షం

- టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్

విశాలాంధ్ర - తిరుపతి : టిడిపి , బిజెపి , జనసేన కూటమి గెలుపుకు తాము అహర్నిశలు కృషి చేశామని.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మనోహర్ నాయక్ తెలియజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా ముందు ఎస్టి సెల్ నాయకులు రెడ్డి నాయక్ , రాజారాం , సురేష్ , సురేంద్ర , కిషోర్ , రమేష్ బాబు తదితరులతో కలిసి మనోహర్ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా కూటమి కి చెందిన ఎమ్మెల్యే , ఎంపీ అభ్యర్థులను గెలిపించే దిశగా పనిచేసి ... నాలుగవసారి సీఎంగా చంద్రబాబు ను చేయడంలో ప్రధాన పాత్ర పోషించామన్నారు.

పిసిసి ప్రెసిడెంట్గా కాంగ్రెస్లో కష్టపడే వారికి

స్థానం కల్పించండి

- కాంగ్రెస్ సీనియర్ నాయకురాళ్ల డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ గా కష్టపడే వారికి స్థానం కల్పించాలంటూ ... చిత్తూరు జిల్లాకు చెందిన సీనియర్ నాయకురాళ్ళు సునీలా , సెక్రటరీలు సుభాషిని , మంగ్మశ్రీ , దీపు లు కాంగ్రెస్ జాతీయ అధిష్టానాన్ని కోరారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ ... రాహుల్ గాంధీ జోడయాత్ర ఫలితంగా దేశంలో అధిక స్థానాలు విజయం సాధించగలిగారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పగ్గాలు పట్టే సరైన లీడర్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఏపీలో కాంగ్రెస్ కుంటూపడిందన్నారు. ఎన్నికలలో ఈవీఎం ల స్థానంలో పాత పద్ధతి బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు జరిగేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. బిజెపి పాలన వస్తే రాజ్యాంగాన్ని తిరగరాస్తారని .. అలాగే గాంధీ , నెహ్రూల సిద్ధాంతాలకు చరమగీతం పాడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీల ప్రముఖులు చంద్రబాబు , పవన్ కళ్యాణ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పుట్టినరోజు సందర్భంగా ఉచిత పెన్ కార్నర్

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని పునబాక గ్రామంలో అట్ల. కిషోర్ గౌడ్ , అట్ల.కావ్య దంపతుల ఏకైక కుమార్తె దన్విత మొదటి పుట్టి నరోజు సందర్భంగా ఉచిత పెన్ కార్నర్ ను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా కిషోర్ దంపతులు మాట్లాడుతూ చదువు కునే విద్యార్థిని, విద్యార్థులు వారికి అవసరమైన పెన్నులను విద్యా సంవ త్సరం పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు వారు తెలియజే శారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి పేదవాడి గా పెరిగి పేదవాడి యొక్క అనుభవాలను గుర్తించుకొని పేదవారు విద్యార్థులకు విద్యార్థినికి ఉపయోగపడే విధంగా ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగిందని కిషోర్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గ్రామ పెద్దలు, విద్యావంతులు వీరి దంపతులకు అభినందనలు తెలియజేశారు.

తిలక్‌నగర్, అడవయ్య కాలనీ పైపులైన్ పునరుద్ధరణకు చర్యలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్, అడవయ్య కాలనీ మంచి నీటి సరఫరా అయ్యే పైపు లైన్ పగిలిపోయి నీటి సరఫరా నిలిచిపోయిన విష యాన్ని తెలుసుకుని గురువారం ఉదయం గూడూరు మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేర కు మునిసిపల్ సిబ్బంది పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. పైపు పగిలిన ప్రాంతాన్ని జేసిబితో లోడి మరమ్మత్తులుచేపడుతున్నారు.దీంతో ఆప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఏరియా ఆస్పత్రిలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ సిఆర్. రెడ్డి ఆరోగ్య సంజీవని కార్యక్రమంతో ఎయిడ్స్ రోగుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం 30 మందికి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సూపరింటెండెంట్ డాక్టర్ షరీన్ చేతుల మీదుగా పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, సెక్రెటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వాచ్ షాప్ రాము, కుమార్ నాయుడు, మెడనూరు సురేష్ రెడ్డి, కోట వెంకటేశ్వర్లు, డీన్ శ్రీహరి, నాగరాజు, యశ్వంత్, సతీష్, హాస్పిటల్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎండీఎల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఎమ్మెల్యేగా రెండవసారి గెలుపొందిన పాశిం సునీల్ కుమార్ ను మినరల్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎండిఎల్) వారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మినరల్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్, జనరల్ సెక్రెటరీ మన్నవరపు రమేష్, ట్రెజరర్ మేకా శివకుమార్, గౌరవ అధ్యక్షులు రాజేష్, నిజాం భాయ్, అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

గూడూరులో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం రోడ్లు జలమయం

- విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురుసింది. బుధవారం మధ్యాహ్నం కూడా భారీ వర్షం కురిసింది. సాయంత్రానికి వర్షం తగ్గింది. మళ్లీ గురువారం సాయంత్రం నాలుగు గంటలకు వర్షం కురవడంతో రోడ్లు జలమయమయ్యాయి. ఉరుములు, మెరుపులతో భయంకరమైన శబ్దాలు వస్తుండడంతో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాలేదు. గాలి కూడా వీస్తుండడంతో ట్రాన్స్ కో అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఎంజేఎస్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గ శాసనసభ్యుడిగా గెలుపొందిన డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని గురువారం మహాజన సైన్యం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చేవూరు సురేంద్ర సన్మానించారు. భారీ మెజారిటీతో గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులుగా రెండవసారి ఎన్నికవడం, రాష్ట్రంలో టీడీపీ విజయ దుంధుభి మోగించి అధికారం చేజిక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని సురేంద్ర అన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో మహా జన సైన్యం సభ్యులు లక్ష్మణ్, జగ్జీవన్ రామ్, మదన్ కుమార్, హరిబాబు, మనోహర్, దయాకర్ ఉన్నారు.

చంద్రబాబును కలిసిన బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాలుగవ సారి ముఖ్యమంత్రి కాబోతున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును గురువారం మంగళగిరిలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీకాళహస్తీ శ్వర స్వామి తీర్థ ప్రసాదాలు అందచేసి కలంకారీ వస్త్రంతో సన్మానించారు. శ్రీకాళహస్తిలో తనకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు. శ్రీకాళహస్తి రాజకీయ పరిస్థితులు గురించి వివరించారు.

సెన్సార్ సమస్యతో ఆగిన ఎలక్ట్రిక్ బస్సు

---- ట్రాఫిక్ కు అంతరాయం ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలో ప్రయాణికులను గమ్యాలకు చేరుస్తున్న ఓ ఆర్టీసీ ఎలక్ట్రికల్ ఏసీ బస్సు గురువారం అర్ధాంతరంగా పట్టణ నడిబొడ్డులో ఆగిపోయింది. దీంతో పట్టణంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఎలక్ట్రికల్ బస్సు తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి వస్తున్న సమయంలో బస్టాండ్ కు మరో అర్ధకిలో మీటరులో చేరుతుందనగా పట్టణంలోని పెండ్లి మండపం సమీపంలో ఆగిపోయింది. ఎంతకీ బస్సు స్టార్ట్ కాకపోవడంతో డ్రైవర్ చేసేది లేక ప్రయాణికులను అక్కడే దించేయాల్సి వచ్చింది. సెన్సార్ సమస్య కారణంగా బస్సు ఆగినట్లు బస్సు డ్రైవర్ తెలిపాడు. టెక్నిషియన్ వస్తే గానీ సమస్య పరిష్కారమయ్యే పరిస్థితి కనిపించలేదు. రోడ్డు నిర్మాణాలు చేస్తున్న ఓ మెగా సంస్థ టీటీడీ కి ఈ ఎలక్ట్రికల్ బస్సులను అప్పగించింది. ఆ మధ్య ఈ బస్సును ఓ దొంగ దొంగలించుకుపోయిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా తరచూ సాంకేతిక సమస్యలు వస్తుండడంతో తాత్కాలిక మరమ్మతులతో నడిపేందుకు డ్రైవర్లకు అవకాశం లేని పరిస్థితి ఉంది.

లారీని ఢీకొని స్కూటరిస్టు మృతి లారీని ఢీకొని స్కూటరిస్టు మృతి



విశాలాంధ్ర - పాకాల : లారీని వెనకవైపు నుండి స్కూటర్ ఢీ కొని స్కూటరిస్టు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం పాకాల మండలంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు పట్టణంలోని దొడ్డిపల్లి సాయి వీధికి చెందిన మణి(50) అనే విశ్రాంత సైనికోద్యోగి తిరుపతి సమీపంలోని చెర్లోపల్లి వద్ద డిఫెన్స్ అకాడమీలో పనిచేస్తూ వారానికొకసారి చిత్తూరులోని తన ఇంటికి వెళ్లి వచ్చేవాడు. ఈ క్రమంలో గురువారం తన ఇంటికి స్కూటర్ పై వెళుతుండగా పాకాల మండలంలోని నేంద్రగుంట వద్ద గల పూతలపట్టు ం నాయుడుపేట జాతీయ రహదారి వంతెనపై చిత్తూరు వైపు వెళ్తున్న లారీని వేగంగా వెనకనుంచి ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనపై పాకాల ఎస్ఐ మహేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్యం ముందు లక్ష సవాళ్లను ఎదుర్కొన్న లోకేష్

– రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హాట్ సీట్ మంగళగిరి నియోజకవర్గం. మంగళగిరి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో నారా లోకేష్ ఘన విజయం సాధించారని రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ అన్నారు.గురువారం మంగళగిరిలో నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బడి సుధాయాదవ్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి పాలైన లోకేష్,నాటి ఓటమి తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అనేకమార్లు అవమానాలను ఎదుర్కొన్నారు.యువగళం పాదయాత్ర లో అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు.తండ్రిని అన్యాయం అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అయినా ఒక్క స్వప్నాన్నీ నిదురపోనివ్వలేదు.ఒక్క క్షణాన్నీ వృథా కానివ్వలేదు.తెలుగు నేలపై విప్లవ సౌందర్యాన్ని ఆవిష్కరించి పాదయాత్ర పూర్తి చేశారు.పుడమి తల్లి పురిటి నొప్పుల్ని చూశాడు.యువత కలల మేఘమై కురిశాడు. నదిలా పారాడు.నెర్రెలీనిన నేల గుండెలపై రాలిన వాన చినుకు ప్రజల గుండెల్లో నిలిచారు.ఆయన లక్ష్యం ముందు లక్ష సవాళ్లు ఉన్న లెక్క చేయలేదు.చరిత్ర గుర్తు పెట్టుకునే విజయాన్ని అందించడంలో నారా లోకేష్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.

పులివర్తి నాని గెలుపుతో మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర - పాకాల : చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పులివర్తి నాని అఖండ మెజారిటీతో గెలవడంతో పాకాల మండలంలోని టిడిపి నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి పులివర్తి నాని అఖండ మెజారిటీతో గెలవడంతో పాటు,తెలుగుదేశం పార్టీ మరియు జనసేన,బీజేపీ కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా పాకాల మండల టిడిపి నాయకులు గురువారం ఉదయం నెల్లూరు జిల్లా,శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామీ అమ్మవార్లను దర్శించి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. తీర్థ ప్రసాదాల ను,ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని నివాసానికి వెళ్లి ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి కి అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వివి రమణ , కాలప్ప , సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన తిరుపతి ఎంపీగా మద్దిల గురుమూర్తి

సతీసమేతంగా నూతన ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీవరత్నం నాయుడు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలుపొందిన శిరీష గాలి భాను ప్రకాష్, వారి తనయులు రామ్ నాయుడు గార్లను పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి లక్ష్మీ గాలి జీవరత్నం నాయుడు ఐటీడీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ భాను %డ% జి.గోపీనాథ్. కలిసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. 164సీట్లతో తెలుగుదేశం కూటమి గెలుపుతో రాష్ట్రానికి, 45,004ఓట్ల మెజారిటీతో.భానుప్రకాష్ గెలుపుతో నగరి నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని ఇకపై నగరి నియోజకవర్గం. సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. దాదాపు 61%ఓట్లు భానుప్రకాష్ వచ్చాయని ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ నేడు నిషాన్



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో వెలసి ఉన్న హజరత్ సయ్యద్ హాషిం హుస్సేని జాఫర్ మస్తాన్ ఔలియా గందమహోత్సవం సందర్భంగా బుధవారం దర్గా ఆవరణంలో దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఖలీఫా మగ్దూమ్ అలీ షా మాట్లాడుతూ గంధ మహోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా నిషాన్ జండా కార్యక్రమం శుక్రవారం 7వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపడుతామన్నారు. అలాగే 12వ తేదీ బుధవారం గంథ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గంధమహోత్సవానికి కడప పీఠాధిపతులు నెల్లూరు నందవరం నుండి పీఠాధిపతులు విచ్చేయనున్నట్లు తెలిపారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. అలాగే తమిళనాడు నుండి రానున్న ఫకీర్ల ఆధ్వర్యంలో మేళ తాళాలతో జరబు విన్యాసాలతో గంథం ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం దర్గా ఆవరణంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని హాషిం బాబా భక్తుడు పూల రియాజ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మతాలకు అతీతంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి గంథమహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. హజరత్ వారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ప్రతినిధులు షానవాజ్, గౌస్ బాషా, సయ్యద్ భాష, యస్దాని భాష, జీలాని తదితరులు పాల్గొన్నారు.

తడలో భారీ వర్షం

విశాలాంధ్ర - తడ : నైరుతి రుతుపవనాల కారణంగా తడ పరిసర ప్రాంతాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది దాదాపు ఒక గంటపాటు మెరుపులు ఉరుములతో కూడిన భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్ల బడింది భారీ వర్షం పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరయం ఏర్పడింది భారీ వర్షం కారణంగా పల్లపు ప్రాంతాల్లో నీరు చేరాయి. తడ కండ్రిగ సర్వీస్ రోడ్డులో వర్షం కారణంగా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు సర్వీసు రోడ్డు పైనే నిలిచిపోయాయి దీంతో వాహన దారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు , ఇప్పటికైనా డ్రైనేజీ వ్యవస్థను బాగు పరచాలని స్థానికులు కోరుతున్నారు.

టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: గంగాదర నెల్లూరు టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు సాల్వల కప్పి పూల బొకేలు అందజేశారు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్ల మెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, నాయకులు మోహన్ నాయుడు, లోకేష్ నాయుడు, శేఖర్, జీవరత్నం, ఉలగనాథన్, సంపత్, రాజేంద్ర శెట్టి, ప్రకాష్, జాన్ పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అనుచరుని చేతిలో ఆలయ బీరువా తాళాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆయ పరిపాలన భవనం ప్రాంగణంలోని వీఐపీల గదిలో గల రెండు బీరువాలకు సంబంధించిన తాళాలు తాజా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనుచరుని చేతిలో ఉంచుకున్నట్లు తెలిసింది. ఈ బీరువాల్లో ముక్కంటి శేష వస్త్రాలు, కండువాలు, జ్ఞాపికలు ఉన్నాయి. ఆలయానికి ఎవరైనా ప్రముఖులు వచ్చినపుడు ఈ శేష వస్త్రాలతో సన్మానిస్తుంటారు. ఈ బీరువాలకు సంబంధించిన తాళాలు ఆలయ ఉద్యోగుల ఆధీనంలో ఉండాలి. అయితే ఈ తాళాలు బియ్యపు మధుసూదన్ రెడ్డి అనుచరుడు ఒకరు ఉంచుకున్నారు. మూడు రోజులుగా ఈ తాళాలు ఇవ్వకుండా ఆయన తిప్పించుకుంటున్నట్లు తెలిసింది. ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి ఈ బీరువాల తాళాలు స్వాధీనం చేసుకోవాల్సి ఉంది.

శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివాలయ ఆలయ చైర్మన్ రాజీనామా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు లోని శ్రీ కామాక్షి సమేత సదాశివేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ రమేష్ బాబు గురువారం తన పదవికి రాజీనామా చేశారు. అతనితోపాటు ఆలయ కమిటీ సభ్యులు బాబు, ఎం ఆర్ సుందరం, రమేష్, జయలక్ష్మి, భరణి లు కూడా రాజీనామా పత్రాన్ని ఆలయ ఈవోకు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 4 న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో వైఎస్ఆర్ ప్రభుత్వం ఓడిపోవడంతో నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్గా, కమిటీ సభ్యులుగా తాము రాజీనామా చేస్తున్నామన్నారు. తమ రాజీనామాని ఆమోదించాల్సిందిగా వారు కోరారు.

క్వారీపై ఘర్షణకు దిగిన 16 మంది యువత అరెస్ట్!

విశాలాంధ్ర -పుంగనూరు: పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో పలమనేర్ డి.ఎస్.పి విష్ణు రఘువీర్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు మండలంలోని పాలెం పల్లి సమీపన క్వారీ వద్ద ఘర్షణ జరుగుతుందని సమాచారం రావడంతో పూలు అర్బన్ సీఐ రాఘవరెడ్డి ఎస్సై సుబ్బారెడ్డి వెంటనే క్వారీ వద్దకు వెళ్లడం జరిగిందన్నారు అక్కడ వారిపై దాడికి దిగుతున్న 16 మంది యువకులను అదుపులోకి తీసుకుని విచారించడంతో గతంలో ఈ క్వారీకి సంబంధించిన నేత క్వారీ తమదని ఖాళీ చేసి స్వాధీన పరచాలని చెప్పమనడంతో మేమంతా ఈ క్వారీ వద్దకు వచ్చి చెప్పడానికి రావడనికి వచ్చామని విచారణలో తెలపడం జరిగిందన్నారు కానీ లా అండర్ పరిస్థితులు అదుపు తప్పే అవకాశం ఉన్నందున యువకులను అదుపులోకి తీసుకొని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇటువంటి చర్యలకు ఏ పార్టీ వారైనా సరే పాల్పడితే కఠినంగా శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు ఏదైనా క్వారీ వ్యవహారంపై వారి హక్కులుంటే న్యాయపరంగా కోర్టుల ద్వారా స్వాధీనం చేసుకోవాలి గాని ఇలా యువకులను రౌడీలుగా పంపి గొడవలు సృష్టించాలంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిస్తున్నామన్నారు ఒకవేళ వారికి సంబంధించిన వారు ఈ ఉక్కులపై దాడి చేసి ఉంటే మాకు చెడ్డ పేరు వచ్చి ఉండేదని అలా జరగకుండా మేము వారిని అదుపులోకి తీసుకుని సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు.

నారాచంద్రబాబు ను కలిసిన డా థామస్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: టీడీపీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు ను గంగాధర నెల్లూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే గా గెలుపొందిన డా థామస్ తన కుటుంబ సభ్యులతో కలిశారు. గురువారం విజయ వాడలో చంద్రబాబును కలిసి ఎన్నికల సరళి వివరాలు వివరించారు. జీడి నెల్లూరు లో 24869 ఓట్ల మెజారిటీ తో గెలుపొందడం పై థామస్ కు అభినందనలు తెలిపారు. ఈనెల 12న ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేయనున్న చంద్రబాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో థామస్ సతీమణి శాంతా రెడ్డి, కుమారులు రాహుల్, కుమారుడు రోషన్ లు వున్నారు.

ముగిసిన వేసవి క్రికెట్ శిక్షణా శిబిరం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఏఏఆర్ ప్రభుత్వ స్టేడియంలో గూడూరు క్రికెట్ క్లబ్, అల్లూరు ఆదిశేషారెడ్డి క్రికెట్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు క్రికెట్ క్లబ్ సహకారంతో నెల రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ వేసవి శిక్షణా శిబిరం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి డీ. శ్రీనివాసులురెడ్డి, అల్లూరు ఆదిశేషారెడ్డి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జనార్దన్ రెడ్డిలు మాట్లాడుతూ క్రికెట్ శిక్షణా శిబిరం ముగిసినా నిత్యం ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ట్రస్ట్ తరపున శిక్షణ పొందిన క్రీడాకారులకు ప్రతి రోజూ పాలు, గుడ్డు అందించామన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కొణిదెల మునిగిరీష్ మాట్లాడుతూ ప్రస్తుతం క్రీడాకారులకు క్రికెట్ లో మంచి అవకాశాలు వస్తున్నాయన్నారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు డీ. లవ కుమార్, జుల్కర్, సీనియర్ క్రీడాకారులు టీ. నాగేశ్వరరావు, పీ. మధు, సుబ్రమణ్యం, విజయ్ కుమార్, మహేష్, పూర్ణ చంద్, సుధా, నాయక్, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడును కలిసిన చిత్తూరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడిపాల : అమరావతిలో నారా చంద్రబాబు నివాసంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా మొట్టమొదటిసారిగా గెలుపొందిన తర్వాత ఆంధ్ర రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి బాబు ఆశీర్వాదాలు అందుకున్న చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ..

పంతం నెగ్గించుకున్న టిడిపి వీరాభిమాని ఐదేళ్ల నిరీక్షణకు ఫలితం

విశాలాంధ్ర - తడ : ఎన్నడూ విని ఎరగని రీతిలో ఓ అభిమాని దైవం పై బారం వేసి నిర్ధాక్షణంగా తనపై తానే శపథం చేసి గెలిచితీరినాడు ఓ తెలుగుదేశం వీరాభిమాని నిరీక్షణ గాథ ఇది .తిరుపతి జిల్లా తడ మండలంలోని తడ గ్రామపంచాయతీ పరిధిలోగల తడకొత్త కుప్పం గ్రామానికి చెందిన మత్స్యకార కుటుంభా కి చెందిన వాటంబేడు భాస్కర్ 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి చెందడంతో మనస్థాపానికి గురై మరలా తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టే వరకు తాను తల వెంట్రుకలు గడ్డం గీయనని ఓ దీక్షలా తల వెంట్రుకలు గడ్డం కత్తిరించకుండా ఐదేళ్ల కాలంగా నిరీక్షించి పంతం నెగ్గాడు . గ్రామంలోని దేవాలయంలో సబతం చేసి సన్యాసిలా ఇన్నేళ్లు నిరీక్షించిన ఆ అభిమాని కి 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం చేకూరి చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రి అవుతున్న సందర్భంగా ఈ నెల 12వ తేదీ ముఖ్యమంత్రి పదవి ప్రమాణం జరిగిన రోజే తాను కూడా తల వెంట్రుకలు గడ్డం ను మొత్తంగా గుండు గీయించుకుంటానని వాటంబేడు భాస్కర్ పేర్కొన్నారు కొంతమంది ఆయనను హేళన చేశారు చంద్రబాబు నాయుడు మరల సీఎం అయ్యేది లేదంటూ సూటిపాటి మాటలు చెప్పినా కూడా ఎవరి మాటలను లెక్కచేయకుండా నిరీక్షించినందుకు ఈనాడు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడంతో సంతోషంగా గుండు గీయించుకుంటానని అన్నారు . ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ వీరాభిమాని భాస్కర్ ను అభినందిస్తున్నారు .

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని హెచ్చరిస్తూ ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర -తిరుపతి : ఎలక్షన్ కౌంటింగ్ అనంతరం జిల్లా ఎస్పీవి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., ఆదేశాల మేరకు రేణిగుంట అర్బన్ పోలీసులు సమస్యాత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా నిలువరించాలనే ముఖ్య ఉద్దేశంతో జిల్లా ఎస్పీవి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్, రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగుట్ట వారిపల్లి, సుబ్బయ్య గుంట, కుమ్మరపల్లి కరకంబాడి,గ్రామల లో పరిసర ప్రాంతాలలో సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. స్థానికులతో సమావేశమై చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ, చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజలందరూ సంయమనం పాటిస్తూ, తమ వంతు బాధ్యతగా శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పోలీస్ స్టేషన్ ఎస్సై సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

చిత్తూరు ఎంపి ప్రసాదరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన చంద్రబాబు

విశాలాంధ్ర - చిత్తూరు: టిడిపి అధినేత, ఆంధ్ర ప్రదేశ్ కు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన నూతనంగా ఎన్నికైన తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ సభ్యుల సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం హాజరయ్యారు. 2. 25 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొంది, చరిత్ర తిరగరాసిన దగ్గుమళ్ళ ప్రసాదరావు ను నారా చంద్రబాబునాయుడు ఈ సందర్భంగా అభినందించారు. అలాగే చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో పోలైన ఓట్ల గురించి కూడా చంద్రబాబు దగ్గుమళ్ళ ప్రసాదరావును అడిగి తెలుసుకు న్నారు. అనతి కాలంలోనే ప్రజా ఆదరణ పొంది, వారి ఆశీస్సులు అందుకుని, పట్టుదల, కృషి తో , టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయపరచుకొని, తమ అధినేత నమ్మకాన్ని వమ్ము చేయకుండా, భారీ మెజారిటీని నమోదు చేసి, చరిత్ర సృష్టించిన దగ్గుమళ్ళ ప్రసాదరావు ను కాబోయే సీఎం చంద్రబాబు గారు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కూడా, ఏ.పికి నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు కు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజకీయాల్లో ఆయన లెజెండ్

దేశానికి చంద్రబాబు ఆదర్శం

కాబోయే సీఎంను కలిసిన చంద్రగిరి ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చంద్రగిరి: కాబోయే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును గురువారం మంగళగిరిలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయన తనయుడు పులివర్తి వినీల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఎన్నికల్లో సంచలన విజయంతో చరిత్ర సృష్టించిన విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అని పులివర్తి నాని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన లెజెండ్. ప్రత్యర్థులు? సైతం గౌరవించే అరుదైన నాయకుడు అని కొనియాడారు. చంద్రబాబు నాయుడు దేశానికి ఈ-గవర్నెన్స్ పరిచయం చేశారని, డిజిటలైజేషన్ కు ఆద్యుడని పేర్కొన్నారు. ఐటీ విషయంలో ఏమి చేశారో, ఆయన ఘనత ఏమిటో ప్రపంచానికి తెలుసునని పేర్కొన్నారు. చంద్రబాబు కారణంగానే హైదరాబాద్ లో ఐటీ అభివృద్ధి చెందిందన్నారు. హైదరాబాద్ వెళితే భారతదేశంలో ఉన్నామా? న్యూయార్క్ లో ఉన్నామా? అనిపిస్తుందని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు. అటువంటి నాయకుడి పాలనలో శాసనసభ్యుడుగా ఎన్నికవడం గర్వంగా ఉందన్నారు. ఆయన ఆశీస్సులతో చంద్రగిరి అభివృద్ధికి కృషి చేస్తానని పులివర్తి నాని అన్నారు. 30 ఏళ్ళ తర్వాత చంద్రగిరి కోట పైన టీడీపీ జెండా ఎగురవేసిన పులివర్తి నానిని చంద్రబాబు అభినందించారు. నీవు, నీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పడిన కష్టం వృధా కాదని చంద్రబాబు అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.

16న యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష

: జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్

విశాలాంధ్ర -తిరుపతి : ఈనెల జూన్16 తేదీన నిర్వహించనున్న యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటామని యూపీఎస్సీ అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ వివరించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందలి డిఆర్ఓ ఛాంబర్ నుండి ఈ నెల 16 న జరగనున్న యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణపై యు పి ఎస్ సి అధికారులు నిర్వహించిన గూగుల్ మీట్ కు జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ సూచనల మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యుపీఎస్సీ అధికారులు మాట్లాడుతూ ఈనెల 16 వ తేదీన యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని అన్నారు. డి ఆర్ ఓ వివరిస్తూ ఈ పరీక్షకు తిరుపతి జిల్లాలో 11 సెంటర్లు కేటాయించడం జరిగిందని, మొత్తం 5518 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. 11 మంది తహశీల్దార్లను లైజన్ అధికారులుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, 144 సెక్షన్ అమలు, మెడికల్ క్యాంపులు, నిరంతర విద్యుత్, త్రాగు నీరు, విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తీసుకుని వెళ్ళేందుకు బస్సులు ఏర్పాటు, తదితర ఏర్పాట్లు చేయనున్నామని వివరించారు.

ఝార్ఖండ్ గవర్నరుకు

ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఝార్ఖండ్ గవర్నరు సీపీ రాధాకృష్ణకు గురువారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఆయన నివాసంలో సీపీ రాధాకృష్ణను కోలా ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసా దాలు అందించారు. ఇందుకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు.

నారా లోకేష్‌ను కలిసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అమరావతిలో కలిశారు. మంగళగిరి నుంచి భారీ మెజారిటీతో గెలిచిన లోకేష్‌ను పులివర్తి నాని ఆయ న తనయుడు పులివర్తి వినీల్ లు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. 30 ఏళ్ళ తర్వాత రికార్డు మెజార్టీ సాధించి చరిత్ర సృష్టించిన పులివర్తి నానిని నారా లోకేష్ అభినం దించారు. ప్రాణాలు పణంగా పెట్టి పోరాడి విజ యం సాధించావని కితాబిచ్చారు. చంద్రగిరి అభివృద్ధికి అన్ని విధాలా ప్రభుత్వం సహకరి స్తుందని నారా లోకేష్ పులి వర్తి నానికు భరోసా ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల సందర్భం గా చంద్రగిరి, నియో జకవర్గంలో జరిగిన దాడులు పరిణామాలు ను నాని వివరించారు. ఎన్నికల సందర్భంగా తాను చంద్రగిరికి ఇచ్చిన హామీలు అమలు పరిచేందుకు సహాయ సహకారాలు అందించాలని నాని కోరారు. తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి అభినందించడం సంతోషంగా ఉందని నాని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రి సందర్శించిన సౌత్‌జోన్ కమీషనర్ రాజేష్ కుమార్

విశాలాంధ్ర- తిరుపతి: స్థానిక ఆర్. సి. రోడ్ లోని కార్మిక రాజ్య బీమా (ఈ. ఎస్. ఐ)ఆసుపత్రిని ఈ. ఎస్. ఐ. కార్పొరేషన్ సౌత్ జోన్ ఇన్సూరెన్స్ కమీషనర్ ఎస్. రాజేష్ కుమార్ క్రైమ్ గురువారం సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ఇన్ పేషెంట్స్, అవుట్ పేషెంట్స్ విభాగాలు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, ఫిజియో థెరపి, ఎమర్జెన్సీ విభాగం ను తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసుపత్రి లో రోగులకు అవసరమైన మౌళిక సదుపాయాల పెంపుకు చర్యలు తీసుకోవాలని, సర్జికల్, ల్యాబ్ ఐటమ్స్ కి చెందిన కొత్త..ఈ. ఎస్. ఐ. సి. రేట్ కాంట్రాక్టు బుక్స్ వచ్చేలా చూడాలని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్, ఇతర డాక్టర్స్ కమీషనర్ ను కోరారు. కాగా, ఆసుపత్రి లో అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ల సంఖ్యను, శస్త్ర చికిత్సలను మరింత పెంచేలా చూడాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సూచించారు. ఈ తనిఖీ లో సౌత్ జోన్ కమీషనర్ రాజేష్ కుమార్ వెంట.. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ తో పాటు తిరుపతి సంస్థ ప్రాంతీయ అధికారి రాధాకృష్ణ తదితరులు వున్నారు.

జూన్ 17 నుండి 21వ తేదీ వరకు

శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు జూన్ 17 నుండి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగనున్నాయి. ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు అమ్మవారు పద్మసరోవరంలో తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు .ఈ ఉత్సవాల్లో శ్రీ అలమేలు మంగమ్మ పద్మసరోవర తీరంలో పాంచరాత్ర ఆగమపూజలు అందుకుని భక్తులను అనుగ్రహిస్తారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి జ్యేష్ఠశుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు రమణీయంగా తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తిప్పలు, సంసార దుఃఖాలు తొలగి, మోక్షం సిద్ధిస్తుంది. పద్మసరస్సులో బంగారు పద్మం నుండి ఆవిర్భవించిన అలమేలు మంగ జీవకోటికి మాతృమూర్తిగా మారి భవజలధిలో మునిగిపోకుండా రక్షించి, సర్వసౌఖ్యాలు ప్రసాదిస్తారని తెప్పోత్సవాల అంతరార్థం.జూన్ 17వ తేదీ మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి, రెండో రోజు శ్రీ సుందరరాజస్వామి, చివరి మూడు రోజులు శ్రీ పద్మావతి అమ్మవారు తెప్పలపై విహరిస్తారు. చివరి మూడు రోజుల పాటు పద్మసరోవరంలోని నీరాడ మండపంలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అమ్మవారికి స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. అమ్మవారికి జూన్ 20వ తేదీ రాత్రి 8.30 గంటలకు గజవాహనం, జూన్ 21వ తేదీ రాత్రి 8.30 గంటలకు గరుడ వాహనసేవ నిర్వహిస్తారు. తెప్పోత్సవం అనంతరం ప్రతిరోజు ఆలయ మాడ వీధుల్లో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తారు.ఆర్జితసేవలు రద్దు :తెప్పోత్సవాల కారణంగా అమ్మవారి ఆలయంలో ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, జూన్ 21న లక్ష్మీ పూజను రద్దు చేశారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.